
తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ శుక్రవారం 20 - 02 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 3

# భువనగిరి ఎంపీ చామల..
# ప్రభుత్వ విప్ బీర్లను కలిసిన మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల





మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన పల్లెర్ల వెంకన్న గురువారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆయన ఎంపీని సన్మానించి తన ఎన్నికకు సహకరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన వెంకన్నకు ఎంపీ చామల శుభాకాంక్షలు చెప్పి మున్సిపల్ అభివృద్ధి కోసం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ విప్, డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి తన ఎన్నికకు సహకరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. -ప్రజావారధి/మోత్కూరు

## ఎస్ఎస్సీలో ర్యాంకులు సాధించిన..

# స్టూడెంట్స్‌కు నగదు ప్రోత్సాహకాలు

## పాటిమట్లలో ఘనంగా శివాజీ జయంతి ఉత్సవాలు

ప్రజావారధి/మోత్కూరు

పదవ తరగతి పరీక్షల్లో ర్యాంకులు సాధించిన స్టూడెంట్లకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తామని శివాజీ యూత్ కమిటీ సభ్యులు ప్రకటించారు. మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో గురువారం శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాటిమట్ల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీ, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎస్సీలో ప్రథమ ర్యాంక్ సాధించిన వారికి రూ.5016, ద్వితీయ రూ.3016 నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామని ప్రకటించారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షుడు గణగాని రాజేష్, ఉపాధ్యక్షుడు రాచకొండ కరుణసాగర్, ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, కోశాధికారి రేగటి రాకేష్, ప్రధానోపాధ్యాయుడు దామోదర్, టీచర్లు లింగమల్లు, మల్లయ్య, యాదయ్య, చిరుమర్తి యాదయ్య, కవిత, తిరుపతి, కృష్ణవేణి, శివాజీ యూత్ సభ్యులు దొండ మధు, చల్ల సన్నీ, చల్ల ప్రవీణ్, చెల్లగొల్ల గణేష్, మారుపాక పవన్, యేళ్ల సాయి, రాచకొండ సునీల్, చల్ల వంశీ, నందు, చల్ల నవీన్, మద్రి పరమేష్, సుభాష్, నవీన్, మహేష్, మనోజ్, రాకేష్, మద్రి మనోజ్, చెల్లగొల్ల మధు, కోటమర్తి మధు, ఎల్లంల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డ ఆరోగ్యం

▶▶ మోత్కూరు అంగన్‌వాడీ కేంద్రం-1లో గర్భిణిలకు సీమంతం

మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య




**ప్రజావారధి/మోత్కూరు**
గర్భిణిలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంతోనే తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న అంగన్‌వాడి కేంద్రం-1లో ఆరోగ్య లక్ష్మీ కార్యక్రమంలో భాగంగా గురువారం గర్భిణిలకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ స్వప్నసోమనర్సయ్య గర్భిణిలకు సీమంతం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు ప్రతిరోజు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని, తద్వారా మాతాశిశుమరణాల రేటును తగ్గించవచ్చన్నారు. అంగన్‌వాడి కేంద్రాల అందిస్తున్న గుడ్లు, పాలు, పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికై తొలిసారిగా అంగన్ వాడీ కేంద్రానికి వచ్చిన మున్సిపల్ చైర్మన్ స్వప్న, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, 9, 11వ వార్డ్ కౌన్సిలర్లు బీసు శ్రీకాంత్ గౌడ్, కారుపోతుల వెంకన్నలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ సునీత, ఆశా కార్యకర్త నవనీత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
20 - 02 - 2026

# మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్‌గా..

# పల్లెర్ల వెంకన్న ఎన్నిక ఆర్యవైశ్య సంఘానికి గర్వకారణం

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ వెంకన్నకు ఘన సన్మానం



- ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మొగుళ్లపల్లి సోమయ్య

**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పల్లెర్ల వెంకన్న ఎన్నిక కావడం మోత్కూరు ఆర్యవైశ్య సంఘానికి గర్వకారణం అని ఆర్యవైశ్య సంఘం మోత్కూరు పట్టణ అధ్యక్షుడు మొగుళ్లపల్లి సోమయ్య అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 1వ వార్డు కౌన్సిలర్‌గా ఘన విజయం సాధించి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన పల్లెర్ల వెంకన్న గుప్తాను శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం భవనంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకన్న చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలను అనుభవించాడని, సాధారణ యువకునిగా కష్టపడి ఎదిగాడని, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఈస్థాయికి రావడం గర్వించదగిన విషయమన్నారు. సమాజ సేవతో పేదలకు ఎంతో చేరువైన వెంకన్నపై మరింత బాధ్యత పెరిగిందని, కర్తవ్యాన్ని నిష్టతో నిర్వహించి ముమ్ముందు సామాజిక సేవను కొనసాగించడంతో పాటు ప్రజాప్రతినిధిగా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించి పేరు తెచ్చుకోవాలని, మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, సభ్యులు వెంకన్నను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మోత్కూర్ వర్తక సంఘం అధ్యక్షుడు సోమ వెంకటేశ్వర్లు, కిరాణ అసోసియేషన్ అధ్యక్షుడు సోమ సంతోష్ కుమార్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గుండ రాములు, పట్టణ కోశాధికారి బుక్క విశ్వనాథం, సోమ నరేందర్, వీరవెల్లి ప్రవీణ్‌కుమార్, బుస్స రవి, సోమ నర్సయ్య, బండారు ప్రసాద్, మిట్టపల్లి నాగేష్, మాశెట్టి వెంకన్న, అనంతుల వెంకటేశ్వర్లు, అశోక్, రంగయ్య, దామెర వాసు, దామెర సోమయ్య, వెంకన్న, మురారిశెట్టి శ్రీధర్, గుజ్జ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

